నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 17 మార్చి 2024
పేజీలు : 8

# ప్రతిభ కనబర్చిన... అతివలకు అవార్డులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 16) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయి. ఈ కార్య క్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్లలో అత్యున్నత ప్రతిభను కనుపర్చిన మహిళా ఉద్యోగులను, అంగన్వాడీ టీచర్లను, ఆశ వర్కర్లను, పరిశుద్ధ కార్మికులను, విద్య,ు క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన బాలికలను గుర్తించి మొత్తం 105 మందికి మెమొంటోస్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని...

మిగతా 2లో

## ఎన్నికల నిబంధనలను

# పకడ్బందీగా అమలు చేయాలి

### నోడల్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 16) : భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో శనివారం సాయంత్రం 3.00 గంటలకు జిల్లా కలెక్టర్ శశాంక వివిధ విభాగాలకు చెందిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని, నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, ప్రకటనలు, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అదే విధంగా సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో

## ఎన్నికల నియమావళిని పాటించాలి



**మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 16): లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు లోకి వచ్చినందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. శనివారం నాడు సాయంత్రం 3.00 గంటలకు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమైనారు.

భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24, 48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే సి విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎం.సి.సి. టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ, నోడల్ అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి ,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో

## ఫ్లెక్సీలు, పోస్టర్‌లు, వాల్ రైటింగ్‌లు ఉండరాదు

**-పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి -టెలీ కాన్ఫరెన్సు ద్వారా జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 16): పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ షెడ్యుల్ విడుదల అయినందున జిల్లా నందు ఆఫీస్ లలో, బహిరంగ ప్రదే శాలలో ఎక్కడ కూడా ఫ్లెక్సిలు, పోస్టర్ లు , వాల్ రైటింగ్ ఉండ రాదని,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి టే లి కాన్ఫరెన్సు ద్వార జిల్లా అధి కారులు, తహసీల్దార్ లు, ఏం పి డి ఓ లకు ఆదే శించారు.

మిగతా 6లో

## జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు

# ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలి

### ▶▶ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ▶▶ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో

### పార్లమెంటు ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్




వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (మార్చి 16): పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసి నందున జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో పార్లమెంటు ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నుండే పార్లమెంటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున తక్షణమే పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు , వివిధ రకాల ప్రచార సామాగ్రిలు తొలగించాలని, 24, 48 ,72 గంటలలో తొలగించాల్సిన వాటిని సకాలంలో తొలగించాలని, ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు.

మిగతా 6లో



# మారని తీరు....ఆగని మురుగు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్16):జల్ పల్లి మున్సిపాలిటి పరిధిలోని కొత్త పేట్

- కొత్తపేట్ ప్రధాన రహదారిలో మురుగు నీరు
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,అధికారులు

ప్రధాన రహదారి లో మురుగు నీరు పారుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క జల్ పల్లి మున్సిపాలిటిఅధికారులు, ప్రజా ప్రతినిధులు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రకటిస్తున్నారు.అందుకు విరుద్ధంగా మున్సిపాలిటి పరిధిలో ఎక్కడ చూసిన రోడ్డుపై మురుగు నీరు పారుతుంది.కొత్తపేట్జామే తుల్ ఉము? ఫ్లిహత్ స్కూల్ వద్ద గత రెండు సంవత్సరాలుగా ప్రజలు రోడ్డుపై మురుగు పారటంతో ఇబ్బందులకు గురవుతున్నారు.అయినా జల్ పల్లి మున్సిపాలిటి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏదైనా ఘటన జరిగినప్పుడే వచ్చి త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నారే తప్ప, పనులు చేయడంలేదంటున్నారు.రాత్రి సమయంలో ఈ ప్రాంతం అంధకారంలో ఉండటం తో ప్రజలు మురుగు నీటిలో పడే ప్రమాదం పొంచి ఉందంట్టున్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోని సమస్య ను పరిష్కరించాలని స్ధానికులు కోరుతున్నారు.

## రోడ్లపై వృధాగా పోతున్న మంచినీరు - పట్టించుకోని అధికారులు

### - కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ షా నవాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 16) : నీటి సరఫరా లేక ప్రజలు అల్లాడుతుంటే మరో పక్క రోడ్లపై మంచినీరు వృధాగా పోతుందని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ షా నవాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 11 వ వార్డు దర్గా ఖలీజ్ ఖాన్ ప్రధాన రోడ్డుపై గత రెండు నెలలుగా మంచినీరు వృధాగా పోతుందని అన్నారు. జలమండలి అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అసలే మంచినీరు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే జలమండలి అధికారులు మంచినీరు లీక్ అవుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జలమండలి అధికారులు నిద్రమత్తును వీడి మంచినీటి లీకేజీలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఎన్నికల నిబంధనలను

# పకడ్బందీగా అమలు చేయాలి



**మొదటిపేజీ తరువాయి...** ఎం.సి.సి. టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి : వికాస్‌రాజ్

అంతకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవి గుప్తా, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంటుకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ పార్లమెంటు ఎన్నికలు - 2024 షెడ్యూల్ విడుదల చేసిందని, దీంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటోలను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు,సభల నిర్వహణకు అనుమతులు, నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే లోపు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసీఎంసీ పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగ ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్, ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత నోడల్ అధికారులతో మాట్లాడుతూ నోడల్ అధికారులంతా తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, పోలీసు అధికారులు, నోడల్ అధికారులు, ఆర్డీఓలు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో నీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 16) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీరంచెరువు, గంధంగూడ గ్రామాల్లో నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని పరిష్కరించాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వినయ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు డంపింగ్ యార్డుకు చేరుకొని ఉండటంతో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమవ్వడం మూలంగా కాలనీవాసులు అందరూ జలమండలి వారు సప్లై చేసే నీటిపై ఆధారపడి జీవిస్తున్నట్లు తెలిపారు. కావున 9 ఇంచుల పైపులైన్ నీటి సరఫరా పంపిణీ చేయాలన్నారు. కాలనీవాసుల నీటి శాశ్వత పరిష్కారం కోసం డంపు యార్డు సమీపంలో అండ్ డంప్ యార్డు బాధిత కాలనీలకు నూతనంగా ఓక్ ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. వెంటనే జలమండలి అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీసరి వినయ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఏసీఎఫ్ బీజేఎంసీ మహేందర్‌రెడ్డి, యల్‌ఎల్ రెడ్డి, ప్రసాద్‌బాబు, నర్సింహ్మా, స్థానిక కాలనీవాసులు ఉన్నారు.

## అభ్యుదయనగర్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి : నరేందర్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 16) : అభ్యుదయనగర్ కాలనీ ప్రధాన రహదారిపై విద్యుత్ స్తంభంతో ప్రజలు, వాహనదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజేఎంసీ ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు అన్నారు. శనివారం ఆయన ఈ మేరకు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు వెంటనే స్పందించి వచ్చిన అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్‌బాబు మాట్లాడుతూ.. అభ్యుదయనగర్ ఒకటవ పార్కులో సత్యమ్మ ఇంటి దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ మాటమాటికి మరమ్మతులు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులు సందర్శించి ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలనితెలిపారు. ఈ విషయంలో వెంటనే 160 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్ డ్యామేజ్ అయిన కేబుల్స్‌ను మార్చాలని గుర్తు చేశారు.

## ప్రతిభ కనబర్చిన... అతివలకు అవార్డులు

**మొదటిపేజీ తరువాయి...** నగదు రూ.2000లు బహుమగా అందజేసి సత్కరించడం ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో పాటు ట్రాంజెండర్లు వ్యక్తులు, విద్యా రంగంలో రాణించినవారు, ప్రైవేటు కంపెనీలలో పనిచేస్తున్నటువంటి ఆర్తి యాదవ్, శ్రియ మరియు గాయత్రి మొదలై వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... రూ. 100లు సంపాదన కలిగిన ఇంటి నుండి అత్యున్నత సంపాదన కలిగిన ఇంటి వరకు నడపగలరని, వారికి కొత్తగా ధైర్యం నేర్చుకోవలసిన అవసరం లేదని, విద్యా మరియు ఆర్థిక స్వలంబన రెండు కూడా స్వతంత్రానికి రెండు పాదాలు, విధ్య అందించినచో ఆర్థిక స్వలంబన అదే వస్తుందని, ఆడపిల్లలకు సరైన విద్య అందేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక్, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, శ్రీమతి పద్మజ రమణ, ఇతర జిల్లా అధికారులు, పిల్లల సంరక్ష సంగం సభ్యులు, జిల్లా కార్యాలయాల నుండి సఖి కేంద్రం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జిల్లా పిల్లల సంరక్షణ కేంద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

# జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో అన్నదానం

● అన్ని దానాలలోకెల్ల అన్నదానం మహాదానం



యాలాల్, మేజర్ న్యూస్ (మార్చి 16): మండల పరిధిలో జుంటుపల్లి పవిత్ర పుణ్యక్షేత్రంగా వెదజల్లుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించిన దిర్సంపల్లి గ్రామనికి చెందిన కావలి నర్సిములు దంపతులు దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తారు ఆలయం ప్రధాన అర్చకులు వాదిరాజు జోషి స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకలు,అర్చన అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉంది ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవర్చుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందం గా ఉందన్నారు. శ్రీరామచంద్రప్రభు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆలయ చేర్మెన్ జె హన్మంత్ రావు కావాలి నర్సిములు, ఎఫ్ ఎస్ గిరికి (పూణే )వారికి ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,లక్ష్మినారాయణ ఉదరి మల్లప్ప, భీములు భక్తులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత అరెస్టు రాజకీయ కుట్ర

● బిఆర్‌టియు. జిల్లా అధ్యక్షులు బి. కృష్ణయ్య



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 16): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలననె ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పార్లమెంటు మాజీ సభ్యురాలు, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని అక్రమ అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఆర్‌టి యు. జిల్లా అధ్యక్షులుకృష్ణయ్య తీవ్రంగా ఖండించారు. కవిత ఎలాంటి తప్పు చేయకున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వతంత్ర దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడిలను ఉపయోగించి దేశంలోని ప్రాంతీయ పార్టీల నాయకులపై ప్రయోగిస్తూ ప్రాంతీయ పార్టీల నాయకులను అక్రమ ఆరెస్టులు చేస్తుందని విమర్శించారు. శుక్రవారం సాయంత్రం అరెస్టు చేస్తున్నామని చెప్పి, ముందే ఫ్లైట్ టికెట్లు బుక్ చేసి పథకం ప్రకారం ఆడపిల్ల అని చూడకుండా ,సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్న, ఈడి అధికారులు రాత్రికి రాత్రే ఢిల్లీకి తీసుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల నాయకులను తమ కూటమికి అనుగుణంగా మార్చుకోవడం కోసం నిర్బంధాలు, కేసులు, అక్రమ దందా అరెస్టులు, చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి ఆందోళన, పోరాటాలు, ఉద్యమాలు, కేసులు, జైల్లు కొత్తేమీ కాదని కవిత అక్రమ అరెస్టులపై తెలంగాణ ప్రజలల్లోకి బిజెపి ,కాంగ్రెస్ , పార్టీ ల నీచ బుద్ధిని ప్రజలకు వివరిస్తామని కృష్ణయ్య తెలిపారు. చట్టాల మీద, న్యాయస్థానాల మీద, బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ నమ్మకం ఉన్నదని, న్యాయస్థానంలో కవిత నిర్దోషిగా తిరిగి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కొంతమంది తమ స్వార్థం కోసం బిఆర్ఎస్ పార్టీ మారిన ఇబ్బంది ఏమీ ఉండదని, పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన వారికి భవిష్యత్తులో మంచి జరుగుతుందన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే రేవంత్ రెడ్డి సర్కారు లక్ష్యం

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 16)ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల కళాశాలను శనివారంఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ గారి ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని గురుకుల విద్యా సంస్థలను మేడ్చల్ ఇంచార్జ్, పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగాను ఘట్కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ అభ్యర్థన మేరకు గురుకుల్ కళాశాల అభివృద్ధికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి 50 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, అన్న జెడ్పి చైర్మన్ మాలిపెద్ది శరత్ చంద్రా రెడ్డితో కలిసి సందర్శించడం జరిగింది అని తెలిపారు. గత పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నం అయ్యిందని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు గాను గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం,గదుల విస్తరణ కోసం రూ.కోటి



యాభై లక్షల రూపాయలను వినియోగించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, కుతడి రవి, కడిపొల్లా మల్లేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధ క్రిష్ణ ,సగ్గు అనిత, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. గురుకుల్ కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి గురుకుల్ కళాశాల ప్రిన్సిపాల్ రజిని, పూర్వ విద్యార్థులు, దాతలు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# సిఎంఆర్ నిర్దేశించిన సమయంలోపు ఎఫ్‌సిఐకు చేరేలా చర్యలు తీసుకోవాలి

● పౌర సరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహాన్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పౌర సరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహాన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 16): ఖరీఫ్ 2023-24 కి సంబంధించిన సిఎంఆర్ నిర్దేశించిన సమయంలోపుఎఫ్ సిఐ కు చేరేలాగా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తెలిపారు. శనివారం ఖరీఫ్ 2023-24 కి సంబంధించిన సిఎంఆర్ పై అదనపు కలెక్టర్లు,



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

పౌర సరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... 2023-24 సీజన్ ఖరీఫ్ సిఎం ఆర్ డెలివరీలను ఎఫ్.సి.ఐకి సకాలంలో ప్రారంభించి పూర్తి చేయాలన్నారు, రైస్ మిల్లుల వద్ద పౌర సరఫరాల డైరెక్టర్ ఆకస్మిక పర్యటనలు ఆ చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. బియ్యం పంపిణీ నాణ్యతలో రాజీ పడే ఆస్కారం లేదని ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్ కోసం మిల్లుల్లో సిఎంఆర్ మిల్లింగ్‌పై దృష్టి సారించాలని జిల్లా పౌర సరఫరాల అధికారులను, జిల్లా మేనేజర్‌లను కమిషనర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా మేనేజర్ సుగుణ బాయి, జిల్లా పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ రికవరీ చేసి బాధితునికి అందజేసిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 16): ఈ నెల 5న ధారూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ సంశోద్దిన్ సెల్ ఫోన్ మార్కెట్‌లో చోరికి గురైనట్లు ఫిర్యాదులు అందడంతో సీఇఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ను గుర్తించి స్వాధీనం చేసుకొని శనివారం బాధితునికి సెల్ ఫోన్ ను అందించినట్లు ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి

● పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్



దోమ, మేజర్ న్యూస్ (మార్చి 16): సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం దోమ మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ఇంటి పన్ను వసూళ్లు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

## ప్రేమ్ కుమార్ మరణం బాధాకరం

● పిఎసిఎస్ చైర్మెన్ సత్యానారాయణ రెడ్డి



చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 16): నాగారం గ్రామం అమాలి యూనియన్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ అలియాస్ శ్రీనివాస్ మరణం చాలా బాధాకరమని పిఎసిఎస్ చైర్మెన్ సత్యానారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నాగారం గ్రామంలోని ఫర్టిలైజర్ సెంటర్ దగ్గర అమాలిగా,వరి కొనుగోలు కేంద్రం దగ్గర అమాలి కూలీ గా పనిచేసే వారని ఆయన అన్నారు. వరి పొలానికి నీళ్లు పెడుతూ విద్యుత్ షాక్ తో చనిపోయిన విషయం తెలుసుకున్న చైర్మన్ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సొసైటీ ఆవరణలో ప్రేమ్ కుమార్ ఫోటోకు నివాళులర్పించి సొసైటీ తరపున కుటుంబ సభ్యులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీఈవో నర్సింములు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టు ముమ్మాటికి కుట్రే!

● అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం ● టీఆర్ఎస్ పార్టీ మండల యూత్ వింగ్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 16): బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయడానికి బిజెపి కాంగ్రెస్ పార్టీలు కుట్రపన్యాయాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ వింగ్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు కక్ష సాధించడానికి ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉన్న సంగతి తెలిసిందే కేసు విచారణలో ఉన్నప్పుడు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా, రాస్తారోకో



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 16 )టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత ఈడి అధికారులు చేసిన అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం ఆమనగల్ పట్టణంలో టిఆర్ఎస్ శ్రేణులు హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రమిషన్ భగీరథ మాజీ ఉపాధ్యక్షుడు , తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు వెలువడక ముందే కవితను అక్రమంగా అరెస్టు చేయడం చట్ట విరుద్ధమన్నారు. కేంద్రం కనుసన్నల్లో ఈడి, ఐటి దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ నిన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎమ్మెల్సీ, భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇంట్లోకి చొరబడి ఇలాంటి అనుమతులు లేకుండా దాడులను జరపడం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన తెలుపడం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత కేసు పై పిటిషన్ ఉండగానే కోర్టు తుదితీర్పు వెలబడక ముందే బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని అణచివేయాలని పార్లమెంట్ ఎన్నికల ముందు అడ్డదారిలో ఎమ్మెల్సీ కవిత అరెస్టు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మున్సిపాలిటీ మరియు మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, సయ్యద్ ఖలీల్. కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి. ఎంపీటీసీ కుమార్. సుభాష్ . శంకర్. వీరయ్య. గుత్తి బాలస్వామి. జగన్. కిరణ్. శివ. వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచులు జ్యోతయ్య, గోపాల్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వివిధ రంగాలలో తమ ప్రతిభను చాటాలి

- మహిళలు ఎదుగటానికి విద్య అవసరం
- అన్ని రంగాలలో విద్యతోనే ప్రతిభను చాటాలి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 16): మహిళలు పనిచేస్తున్న ఆయా రంగాల్లో తమ ప్రతిభను చాటాలని పురుషులతో సమానంగా పురుషుల కంటే అధికంగా మహిళలు పనిచేసే తమ పేరు తెచ్చుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని మహిళ శిశు డెవలప్మెంట్ అండ్ సీనియర్ సిటిజన్ డిపార్ట్మెంట్ (డబ్ల్యూ సి డి అండ్ ఎస్ సి) ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ ప్రతిమ, జిల్లా కలెక్టర్ కే. శశాంక్ పాల్గొన్నారు. వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన మహిళలకు జిల్లా కలెక్టర్ శశాంక్, అదనపు కలెక్టర్ ప్రతిమ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు ఆకాశంలో సగం భూమిపై సగం అనే చందంగా పనిచేస్తున్నారని అన్నారు. పురుషులకు తీసిపోని రీతిగా మహిళలు అభివృద్ధి చెందడం అభినందనీయమని కితాబు ఇచ్చారు. మహిళలు ఎదగటానికి విద్య ఎంతో అవసరమని తెలిపారు. అన్ని రంగాలలో విద్య తోని ప్రతిభను చాటాలని పేర్కొన్నారు. ★ఉత్తమ మహిళా అవార్డు పొందిన బత్తిని సుజాత బాలాపూర్ మండలం బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శాఖలో ఆశ వర్కర్ గా పనిచేస్తున్న బత్తిని సుజాతకు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ ఉత్తమ మహిళా అవార్డును అందజేశారు. సుజాత అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

# భూమిని కాజేసిన కేసులో వ్యక్తుల అరెస్టు

### రూపాయలు 60 కోట్ల భూమిని పేర్లు మార్చి దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మార్చ్ 16) దొంగ పత్రాలు సృష్టించి అప్పనంగా 60 కోట్ల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. భూ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించారు. నార్సింగి ఏసిపి రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కాకినాడకు చెందిన ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ రావు అతని స్నేహితుల తో కలిసి 2005 సంవత్సరం ప్రోగ్రెసివ్ ఆగ్రో సర్వీసెస్ పేరు మీద సర్వేనెంబర్ లు 334, 335లలో 5-12 ఎకరాలను కొనుగోలు చేశాడు. కాగా కాకినాడ, విజయవాడ, మచిలీపట్నానికి చెందిన కొందరు వ్యక్తులు ఇట్టి భూమిని కాజేయాలని కుట్రపూరితంగా ఆలోచించారని ఆయన తెలిపారు. అనుకున్నదే తడవుగా అట్టి భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను సృష్టించారు. ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ రావు 2014 సంవత్సరంలో చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్ సృష్టించారు. అదేవిధంగా అతని వారసుడు ముదాగుల వర్రపసాద్ అనే వ్యక్తి నకిలీ ఆధార్ కార్డు సృష్టించి అట్టి భూమిని నలుగురు వ్యక్తులు తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆయన వివరించారు. అయితే ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ రావు శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా , కాకినాడ విజయవాడ మచిలీపట్నానికి వెళ్లి దేవాగనుగుల రామవీర వెంకట వర్రపసాద్, పరశురాం పార్థసారథి, పోతునూరి త్రినాథ్, పరశురాం విజయ భార్గవ్ ల గురించి విచారించగా మోసం బయట పడిందని ఆయన అన్నారు. దేవాగనుగుల రామవీర వెంకట వర్రపసాద్, పరశురాం పార్థసారథి, పోతునూరి త్రినాథ్, పరశురాం విజయ భార్గవ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర ఉందని , వారు పరారీలో ఉన్నారని త్వరలో పట్టుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయనతోపాటు శంకర్ పల్లి సిఐ హబీబుల్లాఖాన్ , డిటెక్టివ్ సిఐ నాగరాజు, ఎస్సై సంతోష్ రెడ్డి లు ఉన్నారు.

## మంచినీటి సమస్యపై బిజెపి ఆందోళనతో...జలమండలి అధికారులకు వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 16): మంచి నీటి సమస్య గురించి జలమండలి అధికారులకుబి యం సి బి జె పి ఉపాధ్యక్షుడు శివారెడ్డి వినతి అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ ఉపాధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో ఐదో డివిజన్లో మంచినీటి సమస్య గురించి సాయిబ్ నగర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ జలమండలి అధికారులకు వినతృపత్రాన్ని అందజేశారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ...మంచినీటి సమస్య గురించి ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్ ఎం డబ్ల్యు ఎస్ జలమండలి అధికారులను కలిసి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి చర్యలు తీసుకొని పక్షంలో ప్రజల తరఫున అందరూ కలిసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక జారీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బడంగ్పేట్ బీసీ మోర్చా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, కృష్ణ గౌడ్, జగదీశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంజయ్ కుమార్, విజయ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జాతీయలోక్ అదాలత్‌తో రాజీ ద్వారా కేసుల పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 16 ) రాజీ మార్గమే రాజ మార్గమని జాతీయ లోక్ అదాలత్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. శనివారం ఆమనగల్లు కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇరువురు కక్షిదారులు పెద్దల సమక్షంలో రాజీ కుదుర్చుకొని లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 1609 క్రిమినల్, పిటికేసులను పరిష్కరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్స్ న్యాయవాది దుడ్డు ఆంజనేయులు, ఎ. రామకృ్రాఎష్ణ ఏపీపీ కార్తిక్, మాడుగుల సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, న్యాయవాదులు ఏర్రవోలు శేఖర్ వస్పుల మల్లేష్, మధు, గణేష్, జగన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఓంనగర్ కాలనీలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

### - తొలగించాలని కోరుతున్న కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 16) : ఓంనగర్ కాలనీలో రోడ్డు మద్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు తెలుపుతున్నారు. శ నివారం ఈ మేరకు కాలనీవాసులు విద్యుత్ ఏడీ, ఏఈలను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల క్రితం రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రజలు ప్రమాదాల భారీన ప డ ు త ు న్నార న్నార ు. ప్రమాదకరంగా మారిన ఈ విద్యుత్ స్తంభాలను తొలగించి స్థానికులకు మేలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఐదు నిమిషాల వరకు ఆలస్యానికి అనుమతి
- ఈ నెల18 నుంచి ఏప్రిల్ 2వ, తేదీ వరకు
- ఉదయం 9:30 గంటల నుంచి 12.30 గంటల వరకు
- మేడ్చల్ జిల్లాలో పరీక్ష రాయనున్న 46,834 మంది విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 7,594 మంది
- జిల్లాలో 231 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్: 8008003453ను సంప్రదించవచ్చు
- జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 16)ః పదో తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి...ప్రారంభం కానున్నాయి. ఇవి ఏప్రిల్ నెల 2వ, తేదీ వరకు కొనసాగుతాయి. ప్రతి రోజు ఉదయం 9.30 గంటలకు పరీక్ష మొదలై 12:30 గంటలకు ముగుస్తుంది. విద్యార్థులు పరీక్ష సమయానికన్నా అర్ధగంట ముందే చేరుకోవాలి. అయితే, ఐదు నిమిషాలు ఆలస్యమైనా అధికారులు పరీక్ష హాల్ లోకి అనుమతి ఇస్తారు. ప్రభుత్వ నిర్ణయంతో ఈ సారి నుంచి దీనిని అమలు పర్చను న్నారు. అందుకు తగినట్టుగా విద్యా శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టనుంది.

**జిల్లా నుంచి పరీక్ష రాయనున్న 46,834 మందికి – 231 పరీక్షా కేంద్రాల ఏర్పాటు:**

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా నుంచి ఈ సారి 896 పాఠశాలలకు చెందిన 46,834 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఇందుకు గాను విద్యా శాఖ 231 కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్ష రాస్తున్న వారిలో బాలురు 24,034 మంది, బాలికలు 22,800 మంది ఉన్నారు. అలాగే, ఈ సారి 572 మంది ప్రైవేట్ విద్యార్థులు కూడా ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. జిల్లా నుంచి పరీక్ష రాయనున్న వారిలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 7,594 మంది విద్యార్థులున్నారు.

**పరీక్షల నిర్వహణకు 2,769 మంది సిబ్బంది నియామకం:**

జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు గానూ మొత్తం 2,768 మంది సిబ్బందిని నియమించారు. ఇందులో సి.ఎస్, డి.వో, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఉన్నారు. జిల్లాలోని 8 రూట్లకు 8 మంది రూట్ ఆఫీసర్స్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష పత్రాల పరిరక్షణకు 20 పోలీస్ స్టేషన్ల లో కస్టోడియన్ సెంటర్స్ ను ఏర్పాటు చేసి, 25 మంది అదనపు జాయింట్ కస్టోడియన్ల ను నియమించారు. ఇప్పటికే రెండు సెట్ల ప్రశ్న పత్రాలు వచ్చాయి. వాటిని జిల్లాలోని అన్ని కేంద్రాలకు సమీపంలోని పోలీస్ స్టేషన్లలో బధ్రపర్చారు.

**పరీక్షలకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి:**

జిల్లాలో పది పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా 231 పరీక్ష కేంద్రాలలో సి.సి కెమెరాలను ఏర్పాటు చేశారు. అన్ని మండలాలకు మండల స్థాయిలో అబ్జర్వర్లను నియమించారు. అలాగే, పది మందితో ఫ్లైయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా, 144 సెక్షన్ ను విధించారు. ఇక విద్యార్థుల కోసం పరీక్షా సమయంలో ఆర్.టి.సి బస్సులను నడిపించేందుకు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు.

**దృఢ సంకల్పంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**
**: డీ.ఈ.ఓ – ఐ. విజయ కుమారి**



ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ.విజయ కుమారి పరీక్షలు రాయనున్న విద్యార్థులు దృఢ సంకల్పంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని చెప్పారు. శనివారం ఆమె సూర్య జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకుని, ఎటువంటి వొత్తిడి, తొందర పాటుకు గురికాకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాసి, సక్సెస్ సాధించాలని సూచించారు. గ్రేడింగ్ కోసం ఆత్రుత పడవద్దన్నారు. విద్యార్థులు ఇప్పటి వరకు చదివింది విశ్వాసంతో ఎగ్జిబిట్ చేయాలన్నారు. విద్యార్థుల పేరెంట్స్ కూడా విద్యార్థులు ఎటువంటి వొత్తిడికి గురికాకుండా చూసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఇప్పటికే అవసరమైన మేరకు శిక్షణ ఇచ్చామని, ఇకపై కూడా పేపర్ – పేపర్ కు మధ్యన ఉన్న గ్యాప్ రోజుల్లో కూడా టీచర్స్ విద్యార్థులకు అవసరమైన మేరకు శిక్షణ, సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలున్నా టోల్ ఫ్రీ నెంబర్: 8008003453 కు సంప్రదించవచ్చు డీ.ఈ.ఓ ఐ.విజయ కుమారి సూచించారు.

# రాజకీయ కుట్రలో భాగమే కవిత అరెస్టు



దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 16)ః రాజకీయ కుట్రలో భాగమే కల్వకుంట్ల కవిత అరెస్టు అని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడం పట్ల మండల కేంద్రంలో నిరసనలు వెల్లువెత్తాయి.వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్నప్పుడే ఎలా అరెస్ట్ చేస్తారని ఆయన మండిపడ్డారు. రాజకీయ కుట్రలో భాగంగా కవితని అరెస్టు చేసారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి వీడాలని పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేసి, దిష్టిబొమ్మను దహనం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజుగుప్తం, కావాలి అంజయ్య, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు వెంకటయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్, చంద్రమౌళి,నరసింహులు, వెంకటరామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డి సేవలు అభినందనీయం

- బిజెపి గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్



బ్యాగులు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 16)ః ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని బిజెపి గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. శనివారం చౌడాపూర్ మండల పరిధిలోని రాంసింగ్ నాయక్ తండాలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమాని కి బిజెపి అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు నాయక్, సంజ్య నాయక్, తండావాసులు మంగ్య, మణ నాయక్, దశరథ్, రెడ్య, యువ జన సంఘం నాయకులు హన్మంతు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు ఎన్నికల అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్న్యూస్ (మార్చి 16)ః వికారాబాద్ నియోజకవర్గంలో పార్లమెంటరీ ఎన్నికల విధుల నిర్వహణకు నియమించబడిన అధికారులు వారికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వికారాబాద్ నియోజకవర్గంలో ఎన్నికలు నిర్వహించే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ కొరకు నియమించబడిన నోడల్ అధికారులకు ఎన్నికల అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వివిధ మౌలిక సదుపాయాలతో పాటు అన్ని ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 12 పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టార్ చొప్పున 25 మంది సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 1400 మంది, పట్టణ ప్రాంతాల్లో 1500 మంది ఓటర్లను మించి ఉండకుండా జాగ్రత్తలు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, అకౌంట్స్ టీములతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ నోడల్ అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నోడల్ అధికారులు

# పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్గుప్త



కొడంగల్ బస్టాండ్లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 16): అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేనిదని ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్త అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయం, త్యాగం వృథా కాదన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింసా, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు జీవితాన్ని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మీనారాయణగుప్త, చంద్రశేఖర్, ప్రవీణ్కుమార్, చంద్రమోహన్, విశ్వనాథం, పూరి శేఖర్, వెంకటేశ్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన ఇసుక డంప్ వేలం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 16)ః
కుల్కచర్ల మండల పరిధిలోని ఆనంతసాగర్ గ్రామ పరిధిలో సీజ్ చేసిన ఇసుక డంప్ లను శనివారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో అదే గ్రామానికి చెందిన చిల్ల మహేష్ రూ.57 వేల 500లకు దక్కించుకున్నారని తహసీల్దార్ మురళీధర్ తెలిపారు.
వేలం డబ్బులు డిపాజిట్ చేయగానే ఇసుక తరలించేందుకు అనుమతులు జారిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గిర్దావర్ ఖాజా , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వేలం నిర్వహిస్తున్న అధికారులు

# విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం సంతోషకరం

- ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యసస్వి
- పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టేషనరీ పంపిణీ





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 16): విద్యార్థులకు వీలైనంత ప్రోత్సాహం అందించడమే మానవ కర్తవ్యం అని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యసస్వి అన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి స్కూల్స్ సహకారంతో పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ, ఇతర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యసస్వి మాట్లాడుతూ... తన తండ్రి మల్కా కొమరయ్య స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. విద్యార్థి దశ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో కీలకం అని, ఇప్పుడే ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని, అందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు ఎప్పుడూ వస్తూనే ఉంటాయని, విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేందర్, ప్రభాకర్ నాయక్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

- జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 16): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగిందని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# పక్కాగా ఎన్నికల కోడ్ అమలు చేయాలి

### తహశీల్దార్ యాదగిరి రెడ్డి



షామిర్ పేట,మేజర్ న్యూస్(మార్చి,16):పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చినందున ఎక్కడకూడా వాల్ రైటింగ్,పోస్టర్లు,ఫ్లెక్సీలు,ఫ్లాగ్ లు లేకుండా తొలగించాలని షామిర్ పేట మండల ఎన్నికల అధికారి తహశీల్దార్ యాదగిరి రెడ్డి అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని శామీర్‌పేట తాసిల్దార్ యాదగిరి రెడ్డి తెలిపారు. శామీర్‌పేట తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... శనివారం మూడు గంటల నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో పార్టీలకు సంబంధించిన కటౌట్లు, బ్యానర్లు, పార్టీల జెండాలు తీసివేయాలని చెప్పారు. ఏ పార్టీ వారైనా సభలు సమావేశాలు నిర్వహించాలంటే అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ పార్లమెంట్ ఎన్నికలు అయ్యేంతవరకు అమల్లోకి ఉంటుందని చెప్పారు. వివిధ పార్టీలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, బ్యానర్లు, ప్రహరీ లపై రాతలు ఉంటే వెంటనే తీసేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

### చేన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 16): అప్పుల బాధతో ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కుర్మ రాజు (28)కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామంలో వ్యవసాయ భూములను కౌవులు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయ పెట్టుబడుల కోసం భార్య బంగారం ఆభరణాలు తాకట్టుపెట్టినాడు, తెలిసిన వారి దగ్గర అప్పులు చేశాడు. పంటలు సరిగా పండక పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తండ్రి కుర్మ అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఐఐటీఎం డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్సుకై ఆన్ లైన్ పోటీ పరీక్ష

### ఇద్దరు విద్యార్థులు ఎంపిక



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 16):ఘట్‌కేసర్ పట్టణంలోని ఐ.ఐ.టీ.ఎం డిగ్రీ కళాశాల లో శనివారం టెక్స్ అకాడమీ ద్వారా డిగ్రీ బి.ఎస్.సి ,బి.కాం, విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులు గల విద్యార్థుల కోసం ఆన్లైన్ ద్వారా పోటీ పరీక్షను నిర్వహించారు. డిగ్రీ చదువుతున్న మనుక ప్రణయ్ యాదవ్,సన్యమ్ లావణ్య ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సురకం టి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల సాంకేతిక వికాసానికై ఖచ్చితంగా సహాయపడతాయన్నారు. కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని మోహన్ దాస్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.రాధిక రెడ్డి మాట్లాడుతూ ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి, తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావనిజంగయ్య యాదవ్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 16):ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పై అవిశ్వాస తీర్మానం కోరుతూ కౌన్సిలర్లు డిఆర్ఓకు శనివారం వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి తో పాటు 12 మంది కౌన్సిలర్లు తమ సంతకాలతో కూడిన నోటీస్ ను డిఆర్ఓకు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డిఆర్ఓ నోటీసు అందుకున్నట్లు కౌన్సిలర్లు తెలిపారు.మున్సిపాలిటీలో మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉండగా12 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందజేశారు. నోటీసు అందజేసిన కౌన్సిలర్లలో బొక్క సంగీత, కొమ్మ గోని రమాదేవి, చందుపట్ల వెంకటరెడ్డి, బండారి వసంత, బేతాళ నర్సింగ్ రావు, బండారి ఆంజనేయులు గౌడ్, సల్లూరి నాగజ్యోతి, చిలుకూరి హేమలత, పలుగుల మాధవరెడ్డి(వైస్ చైర్మన్), కొమ్మిడి అనురాధ, షేక్ జాంగిర్, నస్రిన్ సుల్తానా ఉన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 16): దోమ మండలపరిధిలోని అయినాపూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకి పరీక్షల ప్యాడ్స్, పెన్నులు పంపిణీ కార్యక్రమంలో స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష యొక్క అవగాహన గురించి దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల గోవర్ధన్ నిరుపేద విద్యార్థులకుతన వంతు సహాయం చేసిన అభివృద్ధి చెందే విధంగా కష్టపడాలి అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఉత్తమమైన మార్క్స్ తీసుకురావాలని మీ తల్లిదండ్రులకు విధంగా మీకు విద్యను అందించిన ఉపాధ్యాయ బృందానికి మన గ్రామానికి మంచి పేరు తేవాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ధనేశ్వర్, బ్రహ్మయ్య చారి, నాగప్ప, మల్లేష్, గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ వెంకటరాములు,శీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 10 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**• పరీక్షలు రాయనున్న మొత్తం విద్యార్థులు 13,412 మంది**

**• జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 16)ః జిల్లాలో ఈ నెల 18 నుండి ప్రారంభం కాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించచడం జరుగుతుందని ఆయన తెలిపారు. 5 నిమిషాలు ఆలస్యంగా అనగా ఉదయం 9.35 నిమిషాల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడతారని, విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందిగా కోరడమైనది. అదేవిధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులందరూ కూడా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిందిగా ఆయన తెలిపారు. విద్యార్థులు, పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు , సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో , పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని 08416 - 235245 ఫోన్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు. పరీక్షలకు బాలురు 6913, బాలికలు 6499 మొత్తం 13412 మంది విద్యార్థులు హాజరు కావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు

**• తప్పుడు కేసులు పెడుతూ విపక్ష పార్టీ నేతలను భయపెడుతున్నారు • పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే... బిజెపి**



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 16): బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత ను అక్రమగా అరెస్టు చేయడం సమంజసం కాదని బి ఎం సి బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు తిమ్మిని గిరీష్ హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసమే రాజ్యాంగ సంస్థల దుర్వినియోగానికి పాల్పడుతున్న భారతీయ జనతా పార్టీ, ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు తప్పుడు కేసులు పెడుతూ విపక్ష పార్టీ నేతలను భయపెడుతున్నారన్నారు.ఎన్నికల కోడ్ వచ్చే ముందు రోజు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని మంట కలుపుతూ ప్రతిపక్ష పార్టీలను అభ్యర్థులను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనలేక చేతకాని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అన్నారు. ఇలాంటి తప్పుడు కేసులు పెడుతూ విపక్ష పార్టీ నేతలను భయపెడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం ఏన్ఫోర్మనెంట్ డైరెక్టర్ ఈ డి ఆధాయ పనుల శాఖ ఐటీ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగెషన్ సిబిఐ లాంటి రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మలుగా వాడుకుంటూ విపక్ష నేతలపై బిజెపి ఈ డి అస్త్రం ప్రయోగిస్తుందన్నారు. మోడీ నాయకత్వంలో దేశాన్ని పూర్తిగా దోచుకున్నది ఆస్తులను సంపదను కార్పరేట్ట్లకు కట్టబడుతుందన్నారు. బిజెపిని ప్రశ్నించే వారిపై ఏసీబీ ఈడి దాడులను ప్రయోగిస్తున్నదని వీళ్లకు భయపడి కాషాయం కండువా ధరించి బీజేపీలో చేరితే అంతకుముందు ఉన్న కేసులని మాయమైతాయని ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం యువతకు ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలను పూల దోస్తు విపక్ష పార్టీలపై ఈడి దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తున్న ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని 15 డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ బాలాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తిమ్మిని గిరీష్ అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

**• జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతనిధి, మేజర్‌న్యూస్ (మార్చి 16)ః పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కోరారు. శనివారం పార్లమెంటరీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే క్రమంలో అనుమతులు పొందాలని తెలిపారు. సి.విజిల్ ద్వారా ప్రజలు ఫిర్యాదులు స్వీకరించి తదనుగుణంగా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే అకౌంట్స్, ఎస్.ఎస్. టి, వివిస్టి, విధిని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను సిద్ధం చేశామని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడే దిశగా శాఖా పరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సరిహద్దులో 7 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అవసరాన్ని బట్టి పెంచుకుంతమన్నారు. ఇప్పటికే 208 లైసెన్స్ ఆర్మ్ డిపాజిట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , ఆర్డీవోలు శ్రీనివాస్ రావు, ఎం.వాసు చంద్రలు ఉన్నారు.

# అరెస్టుకి నిరసనగా మోడీ దిష్టి బొమ్మ దగ్ధం





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 16): ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలువుమేరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకుల పై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ స్థానాలు ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులపై ఈడి దాడులు చేయించి అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ కవితపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకొని బెశరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత ను తక్షణమే విడుదల చేయకుంటే బీఆర్ఎస్ పార్టీ పిలువుమేరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ క్రుపేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గ రాములు, సీనియర్ నాయకులు మడుపు వేణుగోపాలరావు, బద్రి, జేర్కొని రాజు, ఎ. జంగారెడ్డి, భరత్ కుమార్, కానుగుల మహేష్, నిట్టు జగదీష్ ,ముత్యాల చిన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కస్తూర్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కస్తూర్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 16): కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. గ్రామంలో అభివృద్ధి పనులు, సిమెంట్ ఫ్యాక్టరీ, లొంక బసవన్న ఆలయ అభివృద్ధి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎంను వారు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొట్రికె అశోక్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, దాసరి వెంకటప్ప, కుమ్మరి అశోక్, కాశప్ప, చంద్రకాంత్, డి.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### ఇంజాపూర్ ఆఫిల్ అవెన్యూ కాలనీలో

# కనీస మౌలిక వసతులు కల్పించాలని

### కమీషనర్‌కు వినతిపత్రం అందజేత



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి16): తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు ఆఫిల్ అవెన్యూ కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని, శనివారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం సానుకూలంగా స్పందించిన కమీషనర్ కాలనీలో నెలకొన్న పల్ సమస్యలను పరిష్కరిస్తానని, కాలనీలో కావలసిన పల్ మౌలిక వసతులను కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నాయిని చెన్న రెడ్డి, గౌరవ అధ్యక్షులు రమణ విశ్వం, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, జగన్మోహన్ రావు,మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత శిక్షణకు మైనారిటీ అభ్యర్థుల నుంచి

# దరఖాస్తుల ఆహ్వానం

**• మేడ్చల్ జిల్లా మైనార్టీ అభివృద్ధి శాఖ అధికారిణి కే. వీణ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,16):తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, యు.పి.ఎస్.సి - సివిల్ సర్వీసెస్ సి.ఎస్.ఏ.టి - 2025 పరీక్ష కోసం 2024 - 2025 విద్యా సంవత్సరంలో మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తోంది. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమ నిబంధనల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్ల కేటాయించ నున్నారని మేడ్చల్ జిల్లా మైనార్టీ అభివృద్ధి శాఖ అధికారిని కే. వీణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికనఉంటుంది.యుపిఎస్సి (సిఎస్ఏటి -2024) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా తేది: 15.03.2024 నుండి ఆన్లైన్ ఠఠఠ.ఝుట్ఛజీట్ట్ఛజ్చాుజ్చు.ఛిజజ.జౌఠి.జీ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ: 12.04.2024 మరియు :28.04.2024 (ఆదివారం) ఈ ప్రవేశ పరీక్ష అన్ని జిల్లా కేంద్రములలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలలో నిర్వహించబడును.పరీక్ష తేదీఅర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని శ్రీమతి కె.వీణ జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గారు తెలియజేసినారు. పూర్తి వివరాలకు www.tmreistelangana.cgg.gov.in మరియు సంప్రదించవలసిన ఫో.నం. 040-23236112 అన్ని పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 వరకు సంప్రదించగలరు.